




# సూర్య

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

ఆదివారం 18 జనవరి 2026


### మున్సిపాలిటీల వార్డు స్థానాలకు

# రిజర్వేషన్లు ఖరారు

## రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా కొనసాగిన ప్రక్రియ

**సంగారెడ్డి, మేజ న్యూస్ ప్రతినిధి :** మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా జిల్లాలోని అందోల్ బి జోగిపేట్ , గడ్డపోతారం, గుమ్మడిదల, ఇంద్రేశం, ఇస్నాపూర్ , జిన్నారం , కోహిర్, నారాయణఖేడ్, సదాశివపేట్, సంగారెడ్డి, జహీరాబాద్ మున్సిపాలిటీ వార్డు స్థానాలకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ రిజర్వేషన్ లు ఖరారు చేయడం జరిగిందని అడిషనల్ కలెక్టర్ మాధురి తెలిపారు. కలెక్టరేట్ గ్రీవెన్స్



హాల్లోఅదనపు కలెక్టర్లు మాధురి, ఇంచార్జ్ అడిషనల్ కలెక్టర్ పాండు తో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో శనివారం రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించారు. జిల్లాలోని సంగారెడ్డి మునిసిపాలిటీ పరిధిలోని 38 వార్డులకు, అందోల్ జోగిపేట్ మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులు, గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని 18 వార్డులు, గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని 22 వార్డులకు , ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని 18 వార్డులకు, ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 26 వార్డులకు, జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులకు, కోహిర్ మున్సిపాలిటీ పరిధిలోని 16 వార్డులకు, నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలోని 15 వార్డులకు, సదాశివ పేట మున్సిపల్ పరిధిలోని 26 వార్డులకు, జహీరాబాద్

మిగతా 2 లో..

## ఎస్ఐఎస్ఎఫ్ 2026కు

# పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- విద్యాశాఖ డైరెక్టర్ నికోలస్
- సైన్స్ ఫెయిర్ ఏర్పాట్లను పరిశీలించిన విద్యాశాఖ డైరెక్టర్



**రామచంద్రాపురం: మేజర్ న్యూస్**

రాష్ట్రం, జిల్లా ప్రతిష్టను ఇనుమడింపజేసేలా సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ (ఎస్ఐఎస్ఎఫ్) 2026 నిర్వహణకు అన్ని విధాల పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని విద్యాశాఖ డైరెక్టర్ నికోలస్ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ నెల 19 నుంచి రామచంద్రాపురం మండలం కొల్లూరులోని గాడియం ఇంటర్నేషనల్ స్కూల్లో నిర్వహించనున్న సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ 2026 ఏర్పాట్లను శనివారం ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గాడియం స్కూల్ ప్రాంగణమంతా కలియతిరిగి సైన్స్ ఫెయిర్‌కు సంబంధించి చేపట్టిన ఏర్పాట్లను సమగ్రంగా తనిఖీ చేశారు. ప్రధానంగా

మిగతా 2 లో..

# ప్రజా సమస్యలకు వేదికగా సూర్య దినపత్రిక

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ తహసిల్దార్ అశోక్



మిగతా 4 లో..

**కొండాపూర్ మేజర్ న్యూస్**

సూర్య దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను తహసిల్దార్ అశోక్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప తహసిల్దార్ వినయ్ ఆర్ ఐ రాజు, సూపరింటెండెంట్ వేణుగోపాల్, ఎంపీఓ శ్రీనివాస్, ఏపీఓ వీరప్ప ఐకెపి ఏపిఎం మాణిక్యం సిబ్బంది కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ అశోక్ మాట్లాడుతూ, ప్రజలకు ప్రభుత్వానికి అధికారులకు మధ్య

# మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్ ఖరారు.



మిగతా 2 లో..

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....**

రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ...మున్సిపాలిటీ వార్డుల మహిళ రిజర్వేషన్ ఖరారు చేయడం

మిగతా 7 లో..

# గ్రామాభివృద్ధిపై ప్రత్యేక పాలన లో ఏం జరిగింది



**కొండాపూర్ మేజర్ న్యూస్**

ప్రత్యేక పాలన అమలులోకి వచ్చిన నాటి నుంచి గ్రామపంచాయతీల్లో జరిగిన అభివృద్ధి పనులు, వచ్చిన నిధులు, ఖర్చుల వివరాలపై నూతనంగా ఎన్నికైన సర్పంచులు సమగ్రంగా ఆరా తీస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా త్రాగునీరు, శానిటేషన్, మురుగునీటి కాలువలు, చెత్త సేకరణ వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. గ్రామాలలో మొత్తం ఎన్ని త్రాగునీటి బోర్లు ఉన్నాయి, వాటిలో ప్రస్తుతం ఎన్ని పనిచేస్తున్నాయి, ఎన్ని

మిగతా 2 లో..

## సంగారెడ్డి గంజ్ మైదాన్ లో టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల ముఖా ముఖి సమావేశం

5 లో..

## మున్సిపాలిటీల వార్డు స్థానాలకు
# రిజర్వేషన్లు ఖరారు




(మొదటి పేజీ తరువాయి..)

మునిసిపాలిటీ పరిధిలోని 37 వార్డు స్థానాల కోసం ఎస్.సి, ఎస్సీ(మహిళా), ఎస్.టి, ఎస్టీ(మహిళా),బీ.సి, బీసీ(మహిళా), అన్ రిజర్వుడు, అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీల రిజర్వేషన్లను నిబంధనలను అనుసరిస్తూ ఖరారు చేశారు.సంగారెడ్డి మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి 1 వార్డు కేటాయించబడగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి 3 వార్డులు, ఎస్సీ మహిళా కేటగిరీకి 2 వార్డులు ఖరారయ్యాయని అడిషనల్ కలెక్టర్ మాధురి తెలిపారు. అదేవిధంగా బీ.సీ జనరల్ కు 7 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి 6 వార్డులు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వుడు జనరల్ కేటగిరీకి 8 , అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 11 వార్డులు రిజర్వ్ అయ్యాయని వివరించారు.జహీరాబాద్ మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి 2 వార్డులు, ఎస్సీ మహిళా కేటగిరీకి 2 వార్డు కేటాయించబడిందని ఆమె వెల్లడించారు. బీ.సీ జనరల్ కు 7 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి 6 వార్డులు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వుడు కేటగిరీకి 9, అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 10 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు.సదాశివపేట మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి ఒక వార్డులు, ఎస్సీ మహిళా కేటగిరీకి ఒక వార్డు కేటాయించడం జరిగిందని వెల్లడించారు. బీ.సీ జనరల్ కు 5 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి 5 వార్డులు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వుడు కేటగిరీకి 6, అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 7 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు.ఆందోల్ జోగిపేట్ మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి రెండు వార్డులు, ఎస్సీ మహిళా కేటగిరీకి ఒక వార్డు కేటాయించబడిందని తెలిపారు. బీ.సీ జనరల్ కు 3 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి 3 వార్డులు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వుడు కేటగిరీకి 4, అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 6 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు.నారాయణఖేడ్ మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు, ఎస్సీ మహిళా కేటగిరీకి ఒక వార్డు కేటాయించబడిందని తెలిపారు. బీ.సీ జనరల్ కు 2 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి 2 వార్డులు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వుడు కేటగిరీకి 4, అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 4 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు.ఇస్నాపూర్ మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి 2 వార్డులు, ఎస్సీ మహిళా కేటగిరీకి రెండు వార్డులు కేటాయించడం జరిగిందని తెలిపారు. బీ.సీ జనరల్ కు 4 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి 4 వార్డులు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వుడు కేటగిరీకి 6, అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 7 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు.జిన్నారం మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి రెండు వార్డులు, ఎస్సీ మహిళా కేటగిరీకి ఒక వార్డు కేటాయించబడిందని తెలిపారు. బీ.సీ జనరల్ కు 3 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి 3 వార్డులు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వుడు కేటగిరీకి 4, అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 6 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు. కోహిర్ మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి రెండు వార్డులు, ఎస్సీ మహిళా కేటగిరీకి రెండు వార్డులు కేటాయించడం జరిగిందని తెలిపారు. బీ.సీ జనరల్ కు 2 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి ఒక వార్డు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వుడు కేటగిరీకి 3, అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 5 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు.గడ్డపోతారం మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి రెండు వార్డులు, ఎస్సీ మహిళా కేటగిరీకి ఒక వార్డు కేటాయించబడిందని తెలిపారు. బీ.సీ జనరల్ కు 3 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి 2 వార్డులు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వుడు కేటగిరీకి 3, అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 6 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు.గుమ్మడిదల మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి ఒకటి, ఎస్సీ మహిళా కేటగిరీకి ఒక వార్డు కేటాయించబడిందని తెలిపారు. బీ.సీ జనరల్ కు 4 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి 4 వార్డులు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వుడు కేటగిరీకి 5, అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 6 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు.ఇంద్రేశం మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి మూడు వార్డులు, ఎస్సీ మహిళా కేటగిరీకి రెండు వార్డులు కేటాయించడం జరిగిందని తెలిపారు. బీ.సీ జనరల్ కు 2 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి ఒక వార్డు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వుడు కేటగిరీకి 3, అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 6 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు.ప్రతి మున్సిపాలిటీలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, అన్‌రిజర్వుడ్ కేటగిరీలకు కేటాయించిన వార్డుల వివరాలను రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ఖరారు చేసినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. మహిళలకు రిజర్వ్ చేసిన వార్డులను డ్రా విధానంలో ఎంపిక చేసి ప్రకటించినట్లు తెలిపారు.రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియలో జెడ్పీ సీఈవో జానకి రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారులు ,గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



## గ్రామాభివృద్ధిపై ప్రత్యేక పాలన లో ఏం జరిగింది

(మొదటి పేజీ తరువాయి..)




పనికిరాని స్థితిలో ఉన్నాయనే అంశాలపై సర్పంచులు వివరాలు సేకరిస్తున్నారు. అలాగే త్రాగునీటి పైపులైన్ల స్థితిగతులు, జరిగిన మరమ్మత్తులు, పెండింగ్ పనులపై స్పష్టమైన నివేదికలు కోరుతున్నట్లు తెలుస్తోంది.మురుగునీటి కాలువల శుభ్రత, చెత్త సేకరణ వ్యవస్థ, శానిటేషన్ పనులు క్రమబద్ధంగా జరుగుతున్నాయా? లేక కాగితాలకే పరిమితమయ్యాయా? అన్నదానిపై ప్రత్యేకాధికారుల నివేదికలను పరిశీలిస్తున్నారు. ప్రత్యేక పాలన కాలంలో గ్రామపంచాయతీలకు ఎన్ని నిధులు వచ్చాయి? ఏ పనులకు ఖర్చు చేశారు? ఇంకా చెల్లించాల్సిన బిల్లులు, బకాయిలు ఎంత ఉన్నాయి? అన్న అంశాలపై ఎంబీ రికార్డులు, వర్క్ బిల్లులను పరిశీలిస్తున్నారు.ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయత్ రాజ్ శాఖల ద్వారా గ్రామాలలో చేపట్టిన పనులు వాస్తవంగా ఎంతవరకు పూర్తయ్యాయి? ప్రత్యేక అధికారులు గ్రామాలలో పర్యటించి త్రాగునీటి సమస్యలను ఎంతవరకు పరిష్కరించారు?గతంలో జరిగిన అభివృద్ధి పనులు, వాటి నాణ్యత, ఖర్చు చేసిన నిధులుఫలితాలు మధ్య పొంతన ఉందా? అనే కోణంలో విశ్లేషణ జరుగుతోంది. అదే సమయంలో ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలంటే రాబోయే నిధులను ఎక్కడ, ఎలా ఖర్చు చేయాలన్న దానిపై సర్పంచులు కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది.మొత్తంగా గ్రామాల అభివృద్ధిపై ఇకపై నిర్లక్ష్యానికి తావులేకుండా పారదర్శక పాలన, లెక్కలతో కూడిన అభివృద్ధే లక్ష్యంగా నూతన సర్పంచులు ముందుకు సాగుతున్నారని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది

## ఎస్ఐఎస్ఎఫ్ 2026కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

ఎంట్రెన్స్, ఎగ్జిట్ మార్గాలు, సూచిక బోర్డుల ఏర్పాటు, విద్యుత్ కనెక్షన్లు, భద్రతా చర్యలు, వసతి సౌకర్యాలు, పారిశుధ్యం, తాగునీటి సదుపాయాలు తదితర అంశాలను పరిశీలించారు. సైన్స్ ఫెయిర్‌లో పాల్గొనే విద్యార్థులు,ఉపాధ్యాయులు, అతిథులకు అవసరమైన వసతి, భోజనం, రవాణా ఏర్పాట్లపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సౌత్ ఇండియా నలుమూలల నుంచి విద్యార్థులు, ఉపాధ్యాయులు, శాస్త్రవేత్తలు, అతిథులు హాజరుకానున్న నేపథ్యంలో వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా చేయాలన్నారు. ఎగ్జిబిట్లను ప్రదర్శించేందుకు వచ్చే విద్యార్థులు, ఉపాధ్యాయులు, సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదని స్పష్టం చేశారు. సైన్స్ ఫెయిర్‌ను తిలకించేందుకు వచ్చే సందర్శకులకు కూడా సులభంగా చేరుకునేలా, స్పష్టమైన సూచికలు, భద్రతా చర్యలు, పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఇందుకు సంబంధించి ఏర్పాటు చేసిన అన్ని కమిటీల సభ్యులు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తూ పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సైన్స్ ఫెయిర్ నిర్వహణలో భాగంగా ఏర్పాటు చేసిన వసతి, భోజనం, రవాణా, భద్రత, పారిశుధ్యం, వైద్య సేవలు, విద్యుత్, తాగునీరు తదితర విభాగాల కమిటీలు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు ఉన్నతాధికారుల సూచనల మేరకు చర్యలు చేపట్టాలన్నారు. ఆరు రాష్ట్రాల నుంచి పాల్గొననున్న విద్యార్థులు ఆనందంగా, ఉల్లాసంగా సైన్స్ ఫెయిర్‌లో పాల్గొనేలా ఏర్పాట్లు ఉండాలని పేర్కొన్నారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ రమేష్, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి, నోడల్ అధికారి లింబాజీ, ప్రింట్ అండ్ మీడియా కమిటీ కన్వీనర్ ఎండి.జాకీర్ హుస్సేన్ మండల విద్యాశాఖ అధికారులు, నాగేశ్వర్ నాయక్, రాములు, విద్యాసాగర్, విజయకుమార్, వెంకట్ నర్సిములు, అనురాధ, వివిధ కమిటీల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు



# పేదల కల నెరవేరేది ఇందిరమ్మ ఇల్లతోనే



## ఎమ్మెల్యే

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణంలోని ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నెరవేర్చాలని ఉద్దేశంలో భాగంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన బహు పేదలందరికీ ఐదు లక్షల చొప్పున అందివ్వడం జరుగుతుందని దానిని అందరూ సద్వినియోగం చేసుకొని ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు వాస్తవ రూపం దాలుస్తున్నాయన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నారాయణఖేడ్ నియోజకవర్గానికి డబుల్ బెడ్ రూములు ఇల్లు కూడా మంజూరు కానీ విషయాన్ని గుర్తు చేశారు ఇప్పుడు మన నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యాయని కొన్ని నిర్మాణాలు పూర్తి చేసుకుని గృహప్రవేశం జరుగుతుండగా మరికొన్ని వివిధ నిర్మాణా దశల్లో ఉన్నట్లు ఎమ్మెల్యే సంజీవరెడ్డి తెలిపారు పేద ప్రజల సొంతింటి కల ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సాధ్యమైందని అన్నారు నిరుపేదలు ఆత్మగౌరవంతో జీవించే విధంగా ప్రభుత్వం అందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు ఐదు లక్షల రూపాయలు మాత్రమే కాకుండా తక్కువ ధరకే నాణ్యమైన ఇసుకను కూడా ప్రభుత్వం అందిస్తుందని అందరూ ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో కృషి చేస్తున్న ప్రభుత్వాధికారులు గ్రామపంచాయతీ కార్యదర్శులు హౌసింగ్ శాఖ అధికారులు అందరికీ ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు అనంతరం ఎమ్మెల్యే పట్టణంలోని 11వ వార్డులో రింగు రోడ్డు కొరకు 100 ఎజ ట్రాన్స్ ఫారమ్ కొరకు భూమి పూజ చేయడం జరిగింది అలాగే మంగళ పేట్ లోని అంగన్వాడి పాఠశాలను సందర్శించి పిల్లలతో మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక పట్టణ ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రభుత్వాధికారులు మరియు హౌసింగ్ అధికారులు పట్టణ పెద్దలు ప్రజలు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారూ





# ప్రభుత్వ భూములు కాపాడేందుకు బుల్డోజర్ యాక్షన్....

## రెవిన్యూ ఇన్స్పెక్టర్ సంగీత ఆధ్వర్యంలో కూల్చివేతలు....

**అమీన్ పూర్ మేజర్ న్యూస్**



అమీన్ పూర్ మండల పరిధిలోని సర్వే నంబర్ 993 ప్రభుత్వ భూముల్లో అక్రమ కట్టడాలపై అధికారులు చర్యలు చేపట్టారు. శనివారం రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంగీత ఆధ్వర్యంలో బేస్మెట్ల నిర్మాణాలని కూల్చి వేశారు. ఆర్ ఐ సంగీత మాట్లాడుతూ... తాసిల్దార్ ఆదేశాల మేరకు అమీన్ పూర్ మండల పరిధిలోని సర్వేనెంబర్ 993, శట్టికుంట ఎఫ్ టి ఎల్ లో వెలసిన ఇల్లీగల్ నిర్మాణాలను నేలమట్టం చేయడం జరిగింది, అని అన్నారు.ప్రభుత్వ భూములను ఆక్రమించి,నిర్మించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రోడ్లు, పార్కులు, చెరువు ఎఫ్టీల్ బఫర్ జోన్లలో అక్రమ నిర్మాణాలు చేపట్టితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కూల్చివేత కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# హరీష్ రావు, క్రాంతికిరణ్ సమక్షంలో..బీఆర్ఎస్ లో చేరిన బొడ్షట్ పల్లి స్వతంత్ర సర్పంచ్ , వార్డు సభ్యులు

**మునిపల్లి మేజర్ న్యూస్ :**





మండలంలోని బొడ్షట్ పల్లి గ్రామ స్వతంత్ర సర్పంచ్ మల్లేశ్వరి సంగన్నతోపాటు పలువురు వార్డు సభ్యులు, కాంగ్రెస్, బీజేపీలకు చెందిన సుమారు 150మంది నాయకులు, కార్యకర్తలు శనివారం నాడు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పైతర సాయికుమార్, బీఆర్ఎస్ బొడ్షట్ పల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు దత్తు ముదిరాజ్ ల ఆధ్వర్యంలో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ ల సమక్షంలో హైదరాబాద్ లోని హరీష్ రావు స్వగృహంలో బీఆర్ ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో వారందరికి గులాబీ కండువాలు వేసి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు మాట్లాడుతూ గ్రెస్ పార్టీ గ్యారెంటీ ల పేరుతో ప్రజలను వంచించి అధికారంలోకి వచ్చి ఏ ఒక్క హామీ కూడా పూర్తిగా అమలుపరచకుండా ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసిందన్నారు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని, ప్రజలు కేసీఆర్ పాలన రావాలని ఎదురుచూస్తున్నారని వారన్నారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా.. పార్టీ, తాను అండగా ఉంటానని హామీనిచ్చారు. బిఆర్ఎస్ పార్టీ సర్పంచులు గ్రామ అభివృద్ధికి తోడ్పడి ప్రజలతో మమేకమై ప్రజల విశ్వాసాన్ని చురుగొనాలని ఈ సందర్భంగా వారున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శశికుమార్, లింగంపల్లి సర్పంచ్ ఇర్ఫాన్ పటేల్, బీఆర్ఎస్ బొడ్షట్ పల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు దత్తు ముదిరాజ్, నాయకులు కుత్బుద్దీన్, జయరాజ్, విఠల్, లింగంపల్లి అప్సర్, కంకోల్ ఆనంద్ , పొట్టిగారి వీరన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలకు వేదికగా సూర్య దినపత్రిక





(మొదటి పేజీ తరువాయి..)

వారధిగా నిలుస్తూ ప్రజా సమస్యలను నిత్యం వెలుగులోకి తీసుకువచ్చి పరిష్కార దిశగా ప్రభుత్వ దృష్టిని ఆకర్షిస్తున్న సూర్య దినపత్రిక పాత్ర అభినందనీయమన్నారు. నిజాన్ని నిర్భయంగా రాస్తూ ప్రజల ఆదరణ పొందుతున్న సూర్య దినపత్రికకు ధన్యవాదాలు తెలిపారు.మీడియా సమాజానికి సమాచారాన్ని అందించే ఫోర్త్ ఎస్టేట్గా కీలక పాత్ర పోషిస్తోందని, ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడేందుకు మీడియా అవసరం ఎంతో ఉందని ఆయన పేర్కొన్నారు.





# రాష్ట్రస్థాయి పోటీలలో విజేతలుగా నిలవాలి

## -జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి జంగాపల్లి వెంకట నరసయ్య



**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**
చింతమడక జడ్పీహెచ్ఎస్ లో శిక్షణ పొందిన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలలో విజేతలుగా నిలవాలని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి జంగాపల్లి వెంకట నరసయ్య అన్నారు. శనివారం మండల పరిధిలోని చింతమడక గ్రామ జడ్పీహెచ్ఎస్ లో గత వారం రోజుల నుండి నిర్వహించిన ఉమ్మడి మెదక్ జిల్లా సబ్ జూనియర్ ఖో ఖో జట్ల శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఎంఈవో కొత్త రాజిరెడ్డి, గ్రామ సర్పంచ్ మోతుకు లత శంకర్ లతో కలసి ఆయన మాట్లాడుతూ ఈ నెల 18 నుండి 21 వరకు నారాయణపేట జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో విజేతలు నిలిచి, జాతీయ పోటీలకు ఎంపిక కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శివకుమార్, ఉమ్మడి మెదక్ జిల్లా ఖో ఖో సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ గౌడ్, ఉపాధ్యక్షులు పన్యాల రామేశ్వర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి కదుర్ల హరికిషన్, జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కడకంచి ఉప్పలయ్య, జిల్లా అథ్లెటిక్స్ సంఘం ప్రధాన కార్యదర్శి కర్రోళ్ల వెంకటస్వామి గౌడ్, శిక్షకులు మల్లేశం, అశ్విని, లక్ష్మణ్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలి

## విద్యార్థులకు ఎస్ఐ సూచన

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**
రోడ్డు ప్రమాదాలు, భద్రతపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని హద్నూర్ ఎస్సై సుజిత్ అన్నారు. అరైవ్.. అలైవ్ కార్యక్రమంలో భాగంలో శనివారం నాడు మండలంలోని మిర్జాపూర్ (బి) గ్రామంలో సుమారు 40 మంది విద్యార్థులతో "నేను పోలీసు అయితే - రహదారి ప్రమాదాలను నివారించడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు" అనే అంశంపై వ్యాస రచన పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సుజిత్ పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ సుజిత్ మాట్లాడుతూ రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించే లక్ష్యంతో పోలీస్ శాఖ 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. జనవరి 13 నుంచి 24 వరకు జరిగే ఈ కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించడమే ప్రధాన లక్ష్యమని ఎస్సై తెలిపారు. వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్ వినియోగం, మద్యం సేవించి డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్, ఓవర్ లోడింగ్ తదితర వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# నేడు కూడవెల్లి రామలింగేశ్వర స్వామి జాతర...

## జాతర కు సంబంధించిన వివరాలు తెలిపిన సి పి రష్మీ పెరుమాళ్..



**దుబ్బాక మేజర్ న్యూస్...**
దక్షిణ కాశి గా పోరొందిన కూడవెల్లి రామలింగేశ్వర స్వామి ఆలయం లో దర్శనం చేసుకోని అక్బర్ పేట భుంపల్లి మండల కేంద్రంలో జరుగుతున్న జాతర సందర్భంగా జిల్లా పోలీస్ కమిషనర్ రేస్మి పెరుమాళ్ శనివారం రోజున జాతర ప్రారంభం కానున్న కూడవెల్లి రామలింగేశ్వర స్వామి సందర్భంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సి పి మాట్లాడుతూ భక్తులకు దర్శనం ఇచ్చే అవకాశం లో ఇబ్బందులు కలుగకుండా చూడాలని సి ఐ శ్రీనివాస్ కు సంబంధించిన అధికారులకు తెలియజేశారు. అక్కడి పరిసర ప్రాంతాల ను పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా చూడాలని చూపించారు. సి పి తో పాటు దుబ్బాక సి ఐ శ్రీనివాస్ భూంపల్లి ఎస్ ఐ హరీష్ గౌడ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# రోడ్డు భద్రతపై విద్యార్థులకు పోటీలు

**జిన్నారం మేజర్ న్యూస్:**
జిన్నారం మున్సిపల్ సమీపంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ రహదారి భద్రత వారోత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన వ్యాసరచన, వకృత్వ పోటీలను పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై హనుమంతు ట్రాఫిక్ నిబంధనలపై రోడ్డు భద్రత అంశాలకు సంబంధించి అవగాహన కల్పించారు. అనంతరం పోటీలలో ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులను ఎంపిక చేసి నోట్ బుక్స్ బహుమతులుగా అందజేశారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ట్రై సైకిల్ ను అందజేసిన ఎమ్మెల్యే

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గం మండల పరిధిలోని హనుమంత్ రావు పేట్ గ్రామానికి చెందిన ఉన్నత పాఠశాల 8వ తరగతి చెందిన కుమ్మరి భవాని విద్యార్థినికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ట్రై సైకిల్ ను అందజేసిన లయన్స్ క్లబ్ చర్టేడ్ ప్రెసిడెంట్ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వారి వెంట లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాయి సంగమేశ్వర్, లయన్స్ క్లబ్ జిల్లా ఛైర్మెన్ చంద్ర శేఖర్, వెంకట్ రావు, రవి కుమార్, అబ్బర్ అహ్మద్ అమిద్, జైపాల్ రెడ్డి, పరమేశ్వర్, సామెల్, లయన్స్ క్లబ్ నారాయణఖేడ్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు



# రాష్ట్రంలో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి లకు ప్రత్యామ్నాయంగా జాగృతి

## - జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ



**గజ్వేల్, మేజర్ న్యూస్ :**
రాష్ట్రంలో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపిలకు ప్రత్యామ్నాయంగా జాగృతి ఎదుగుతున్నట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ స్పష్టం చేశారు. శనివారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అవినీతి, అక్రమాలు యదేచ్ఛగా కొనసాగుతుండగా, గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసినట్లు విమర్శించారు. పార్టీలో ముఖ్య నేతలుగా ఎదిగిన కొందరు అందినంత దోచుకుని కార్యకర్తల సంక్షేమాన్ని విస్మరించినట్లు ఆరోపించారు. అలాగే గత ఎన్నికల సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీల అమలులో విఫలం చెందగా, ప్రజా కోర్టులో వారి చర్యలు ఎండగడుతూ ప్రజలను చైతన్యం చేస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ జాగృతి సత్తా చాటనుండగా, వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి రాష్ట్రంలో తమ పార్టీ దీటుగా రూపుదిద్దుకోనున్నట్లు చెప్పారు. అయితే 42 శాతం రిజర్వేషన్ పేరుతో బీసీలకు కాంగ్రెస్ ద్రోహం తలపెట్టగా, బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలను చైతన్యం చేస్తామని అన్నారు.

కామారెడ్డి డిక్లరేషన్ అమలయ్యే వరకు తమ పోరాటం ఆగదని, రాష్ట్ర జనాభాలో 60 శాతం ఉన్న బీసీలకు తగిన బడ్జెట్ కేటాయించడంతోపాటు అన్ని రంగాల్లో రిజర్వేషన్ అమలయ్యేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాగా గతంలో తమ పార్టీ అధినేత కల్వకుంట్ల కవితతో ప్రయోజనం పొందిన వారే ప్రస్తుతం ఆమెను విమర్శిస్తుండడం సిగ్గుచేటని వివరించారు.

# సంగారెడ్డి గంజ్ మైదాన్ లో టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల ముఖా ముఖి సమావేశం



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**
కిరాయి ఇళ్లలో ఉండేవాళ్ల కష్టాలు నాకే ఎక్కువగా తెలుసు 22 సంవత్సరాలు కిరాయి ఇంటిలోనే ఉన్న.. అందుకే మీకు సొంత ఇంటి జాగ ఉండాలని ప్రయత్నం చేస్తున్నఉమ్మడి రాష్ట్రంలో 2013 సంవత్సరంలోనే అప్పటి సీఎం కిరణ్ కుమార్ రెడ్డి తో మాట్లాడి సంగారెడ్డిలోని 5500 పేద ప్రజలకు 80 గజాల చొప్పున ఇంటి స్థలాలు ఇప్పించాను – ఆ రోజు మీకు అలియాబాద్, తోగర్ పల్లిలో నేను ఇప్పించిన స్థలాలను బి.ఆర్.ఎస్ పదేళ్ల పాలనలో వేరే పనులకు తీసుకున్నారు – మీలో ఒక్కరైనా మీకు ఇచ్చిన స్థలాల గురించి పదేళ్లలో ఎందుకు ప్రశ్నించలేదుఅందుకే మళ్ళీ మీకు 80 గజాల స్థలం ఇవ్వడానికి సంగారెడ్డి, కంది మండలాల్లో 200 ఎకరాల స్థల సేకరణ చేయడానికి కలెక్టర్ తో కూడా మాట్లాడాను ఈ జనవరి నెల నుండే ప్రాసెస్ స్టార్ట్ చేస్తున్న.. వచ్చే నవంబర్ వరకు ఒక కొలిక్కి తీసుకొస్తాను.. భూసేకరణ కాగానే మళ్ళీ మీతో మీటింగ్ పెడతా సర్టిఫికెట్లు లేనోల్లు సైతం మున్సిపల్ కమిషనర్ కు దరఖాస్తు చేసుకొండి వెయ్యి నోటు కోసం.. క్వార్టర్ సీసా కోసం మీ జీవితాలను ఆగం చేసుకున్నారు.. మళ్ళీ ఆగం కాకండి ప్రతీ నెల 5 వేల రూపాయలు ఇంటి కిరాయి చెల్లిస్తే.. ఏడాదికి 60 వేలు.. పదేళ్లకు 6 లక్షలు నష్టపోయారు ఆరోజే మీరు ఆలోచించి నిర్ణయం తీసుకుంటే ఈ 6 లక్షల రూపాయలు మీకు మిగిలేవి కదా నన్ను ఒడగొట్టారని నేను ఏనాడు బాధపడలేదు.. ఒక రకంగా మంచి పనే చేశారు నేను ఓడిపోవడం వల్ల నా భార్య నిర్మల కార్పొరేషన్ చైర్మన్ అయ్యింది నాలుగున్నరేళ్లు నేను పైసలు పంచుతా నా దగ్గర డబ్బులు ఉంటాయి కానీ ఎన్నికలప్పుడే పైసలు ఉండవు.. నాకు అదే శాపం వాళ్ళ లాగా నేను కూడా ఓటుకు వెయ్యి ఇయ్యామంటే ఇస్తా.. కానీ నాది అలా ఆలోచించే స్వభావం కాదు..పదేళ్లు అధికారం లేదు. ఇప్పుడు అధికారం లో ఉన్నా, నా మాట చెల్లుతది, సీఎం రేవంత్ రెడ్డి నేను చెబితే వింటడు. నేను మాట ఇస్తున్నా సంగారెడ్డి లో ఇల్లు లేని ప్రతీ పేదవాడికి 80 గజాల స్థలం ఇస్తాను అని జగ్గారెడ్డి అన్నారు.



# ఆర్కిటెక్చర్ కోర్సు, కెరీర్ అవకాశాలపై అవగాహన



**పటాన్ చెరు మేజర్ న్యూస్....**
ఆర్కిటెక్చర్ విద్య, కెరీర్ అవకాశాల గురించి ఇంటర్మీడియెట్ విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించే లక్ష్యంతో, హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ (జీఎస్ఏ) డిసెంబర్ 2025 నుంచి జనవరి 2026 వరకు పలు ఔట్ రీచ్ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించింది. మదీనగూడలోని జెన్ సిస్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ఆర్కిటెక్చరల్ మోడల్స్, డ్రాయింగులు, ముఖాముఖి ప్రదర్శనలను ఏర్పాటు చేశారు. అలాగే ఆచరణాత్మక, సృజనాత్మక అన్వేషణను ప్రోత్సహించే మందల ఆర్ట్ వర్క్‌షాపును కూడా నిర్వహించారు. మొత్తం 168 మంది జెన్ సిస్ విద్యార్థులు, ఎనిమిది మంది ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ తరువాత, శ్రీ స్వామినారాయణ గురుకుల్ నుంచి దాదాపు 250 మంది విద్యార్థులు, శ్రీ చైతన్య బాలురు (వివిధ సెషన్లలో 300, 500, 300 మంది), బాలికల (855 మంది) కోసం వరుస ఔట్ రీచ్ కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులకు విశ్వవిద్యాలయ ప్రాంగణ అభవాలను, ఆర్కిటెక్చర్ విద్యపై ఆచరణాత్మక అవగాహనను, డిజైన్ ఆలోచనను పెంపొందించడంతో పాటు విభిన్న కెరీర్ అవకాశాల గురించి వివరించారు. ఈ కార్యక్రమాలన్నింటినీ గీతం ఆర్కిటెక్చర్ అధ్యాపకులు ఆర్.అభిషేక్ కుమార్ సింగ్, ఆర్.స్నిగ్ధరాయ్ సమన్వయం చేశారు. ఇవన్నీ గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ యొక్క విద్యాపరమైన అవగాహన, కెరీర్ మార్గదర్శనం పట్ల నిరంతర నిబద్ధతను ప్రతిబింబిస్తున్నాయనడంలో అతిశయోక్తి లేదు



# బి వి కె కాలనీ బి సి లో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్



**సిద్దిపేట జిల్లా**
భూంపల్లి గ్రామం లోని బి వి కె కాలనీ బి సి కాలనీ వాసులు రోడ్డు సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు ఆ సమస్యను చైర్మన్ వెంకటయ్య దృష్టికి తీసుకురాగా చైర్మన్ వెంకటయ్య సమస్య పరిష్కారం కొరకు ఈరోజు సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. అనంతరం కాలిని వాసులు మాట్లాడుతూ కాలిని లో డ్రైనేజీ తో సమస్యలు ఎదుర్కొంటున్నామని చైర్మన్ వెంకటయ్య కు తెలిపారు. అనంతరం చైర్మన్ వెంకటయ్య మాట్లాడుతూ సమస్యకు పరిష్కారం కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం కాలనీ వాసులందరూ చైర్మన్ వెంకటయ్య కు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంలో చైర్మన్ వెంకటయ్య తో పాటు సర్పంచ్ జన్నారెడ్డి ఉపసర్పంచ్ బాల్శెట్టి అనూష నందం వార్డ్ సభ్యులు కొండల్ ప్రవీణ్ అక్బర్పేట సర్పంచ్ కుమార్ మాజీ ఎంపీటీసీ ఉల్లెంగల నవ్య నరేష్ బి వి కే కాలనీ వాసులు గ్రామస్తులు ఇతరులు ఉన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన క్రికెట్ టోర్నమెంట్ క్రీడలు

## క్రీడా రంగంలో గెలుపు ఓటములు సహజం మనూర్ ఎస్సై కోటేశ్వర్ రావు

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**





మనూర్ మండలంలోని రాయిపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఈ నెల జనవరి 10వ తేదీ నుంచి నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ మాజీ సర్పంచ్ తాజోద్దీన్ జ్ఞాపకార్థంగా మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు ఈ యొక్క టోర్నమెంట్లో 28 టీములు పాల్గొనడం జరిగింది అందులో భాగంగా జనవరి 17 తేదీన శనివారం నాడు ఫైనల్ మ్యాచ్ ఆడడం జరిగింది ఫైనల్ పోటీలో రాయికోడ్ మరియు రాయిపల్లి తలపడగా మొదట బ్యాటింగ్ చేసిన నిర్ణత పది ఓవర్లలో రాయికోడ్ జట్టు 128 పరుగులు చేయడం జరిగింది అనంతరం రాయిపల్లి జట్టు 129 లక్ష్యంతో బరిలోకి దిగిన జట్టు 10 ఓవర్ లో 117 పరుగులు మాత్రమే చేశారు రాయికోడ్ జట్టు 11 పరులతో విజయం సాధించారు కెప్టెన్ కుమార్ అద్భుతంగా ఆడి 54 పరుగులు చేశారు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ గెలుచుకున్నారు గెలిచిన టీంకు మొదటి బహుమతి 22,222 రూపాయలు మరియు ట్రోఫి రాయికోడ్ టీం కెప్టెన్ కుమార్ జట్టుకు మొదటి బహుమతిగా మనూర్ ఎస్సై సర్పంచ్ సల్మా బేగం ఖమర్ చేతుల మీద బహుకరించారు రెండవ బహుమతి 11,111 రాయి పల్లి నవీన్ టీం కు మాజీ సర్పంచ్ రాంచేందర్ చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది ఈయొక్క టోర్నమెంట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మనూర్ మండలం ఎస్సై కోటేశ్వరరావు గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ మాజీ సర్పంచ్ మాజీ ఉప సర్పంచ్ మాజీ కోఆప్షన్ నెంబర్ మరియు గ్రామ పెద్దలు యువకులు మేనేజ్మెంట్ తదితరులు పాల్గొని క్రీడా సభ్యులకు అభినందించారు క్రీడా సభ్యులకు అభినందించి ప్రైజులు అందజేశారు

# పుల్లూరు బండపై శ్రీకృష్ణ విగ్రహ ప్రతిష్ట



**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**

స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి పుల్లూరు బండపై గల ధర్మగుండం (కోనేరు) లో శ్రీకృష్ణ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కన్నుల పండుగ గా జరిగిందని ఉత్సవ కమిటీ చైర్మన్ పుల్లూరు కనకయ్య గౌడ్, గ్రామ సర్పంచ్ కుంచం లతా వెంకట్ తెలిపారు. శనివారం మండల పరిధిలోని పుల్లూరు బండపై ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో వేదమంత్రాలతో 8 ఫీట్ల ఎత్తైన నల్ల రాతితో రూపొందించిన శ్రీకృష్ణ పరమాత్ముని విగ్రహం ప్రతిష్టించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్రమైన కోనేరులో శ్రీకృష్ణ విగ్రహం ప్రతిష్టించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే నాలుగు రోజులపాటు జరిగే బండ జాతరకు వచ్చే భక్తులకు సౌకర్యార్థం అన్ని వసతులు కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వంశపారంపర్య అర్చకులు ఫణిందర్, అర్చకులు వేణుగోపాలచార్యులు, వార్డు మెంబర్ యోగేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మండల ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షున్ని ఘనంగా సన్మానించిన క్రీడాకారులు



**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల పరిధిలోని షౌకత్ పల్లి గ్రామంలో మూడు రోజులుగా క్రీడలను విజయవంతంగా నడిపి క్రీడాకారులకు క్రీడలను చూడడానికి వచ్చిన వారందరికీ భోజన సదుపాయం కల్పించి న మండల ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు సూర రాములును క్రీడాకారులు గ్రామస్తులు ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి భేష్..

**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**

ఇబ్రాహీంపూర్, బంజేరుపల్లి గ్రామాల అభివృద్ధి భేష్ అని త్రిపుర రాష్ట్రానికి చెందిన వివిధ శాఖల అధికారులు అన్నారు. శనివారం నారాయణరావుపేట మండలం ఇబ్రహీంపూర్, బంజేరుపల్లి గ్రామాలలో ఎంజిఎన్ఆర్ఈజిఏ క్రింద చేపట్టిన గ్రామ పంచాయతీ భవనం, అంగన్వాడి సెంటర్, నర్సరీలు, ఆయిల్ పామ్ తోటలు, సామూహిక గొర్రెల పాకలు, డంప్ షెడ్, పందిరి సాగు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇక్కడి గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి పనులు తమను ఎంతగానో ఆకర్షించాయని, తమ ప్రాంతంలో కూడా ఇలాగే అభివృద్ధి చేసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఐఆర్డీపీఆర్ ప్యాకల్టీ డా. సుచిత్ర పూజారి, ట్రైనింగ్ మేనేజర్ రమేష్, అడిషనల్ డీఆర్డీవో శ్రీనివాస్ గౌడ్, ఇబ్రాహీంపూర్ గ్రామ సర్పంచ్ కుంబాల లక్ష్మీ, బంజేరుపల్లి సర్పంచ్ యాద భార్గవి చందు, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఎంపీవో శ్రీనివాస్ రావు, ఏపీవో, టి ఏ, గ్రామ పంచాయతీ కార్యదర్శులు చంద్రలేఖ, అరుణ శ్రీ, తదితరులు పాల్గొన్నారు.





# నిజాంపేటలో ఘనంగా సీఎం కప్ ర్యాలీ

**రామాయంపేట మేజర్ న్యూస్**




నిజాంపేట మండల కేంద్రంలో శనివారం సీఎం కప్ ర్యాలీని తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రాజిరెడ్డి,ఎంఈఓ యాదగిరి,ఎస్సై రాజేష్,ల ఆధ్వర్యంలో మండలంలోని ప్రధాన వీధుల గుండా తిరుగుతూ ర్యాలీ ఘనంగా చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేటి నుండి ఫిబ్రవరి నెల ఆఖరి వరకు గ్రామస్థాయి నుండి మండల జిల్లా స్థాయి ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామపంచాయతీ స్థాయిలో క్రీడలు ఈనెల 17 నుండి 22 వరకు నిర్వహిస్తామని తెలిపారు. అలాగే మండల స్థాయి 28 నుండి 31వరకు కొనసాగుతాయన్నారు.రాష్ట్రంలో ఈ క్రీడా పోటీలను నిర్వహించి ఉత్తమ క్రీడాకారులను వెలికితీసేందుకే ప్రభుత్వం ఏటా ఈ పోటీలు నిర్వహిస్తోందన్నారు.ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచులపోరం అధ్యక్షులు భాను ప్రకాష్ రెడ్డి, ఉపాధ్యక్షులు బొమ్మన మల్లేశం,సర్పంచులు చల్మేటి నరేందర్,ప్రవీణ్, సునీత,సుశీల,ముత్యాల సరిత రెడ్డి,బాబు నాయక్,ఉప సర్పంచ్ గెరిగంటి బాబు, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మహేందర్,కార్యదర్శులు ప్రశాంత్ గౌడ్,హరి హుస్సేన్, నర్సింలు,నాగలక్ష్మి,ప్రేమ, భాగ్యలక్ష్మి,మమత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ ఆలయాలల్లో ప్రత్యేక పూజలు అన్నదానం

## ఆలయాల్లో చందన అలంకరణ, పంచామృత అభిషేకాలు

## భగవత్ కార్యంలో భాగస్వాములు కావాలి

## దేశాయిపేట మెట్టు రాములు శర్మ



**కొడిపల్లి మేజర్ న్యూస్:**

మండల పరిధిలోని వెల్మకన్న గ్రామంలోని బాలవీర హనుమాన్ ఆలయం వద్ద శనివారం పురస్కరించుకుని ఆలయ పూజారి మెట్టు రాములు శర్మ ఉదయం పంచామృత అభిషేకం, చందనలంకరణ, అలంకరణ తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాలను అందించారు. ముప్పిడి శ్రీనివాస్ గౌడ్, కుటుంబ సభ్యులు ఎన్నారై లండన్ భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే మండల పరిధి కంచనపల్లి గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, పట్లోరి మాధవి శ్రీనివాసరావు, కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కొట్టాల గ్రామ వీర హనుమాన్ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. గ్రామానికి చెందిన చాకలి సాయిబాబా కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్టు రాములు శర్మ మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు, దాతలకు ఆశీర్వచనాలు అందజేసి భగవత్ కార్యక్రమాల్లో అందరు భాగస్వాములు కావాలన్నారు. భగవంతుని ఆశీస్సులు అందరిపై ఉండి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు, భక్తులు, గ్రామస్తులు, పాల్గొన్నారు

# మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్ ఖరారు.

(మొదటి పేజీ తరువాయి..)

జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.శనివారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో... మహిళ రిజర్వేషన్ ఖరారు ప్రక్రియ ని పారదర్శకం గా కలెక్టర్ నిర్వహించారు జిల్లా లోని మెదక్ మున్సిపాలిటీ లోని 32 వార్డు లు, నర్సాపూర్ మున్సిపాలిటీ లోని 15 వార్డు ల తూప్రాన్ మున్సిపాలిటీలో 16 వార్డులకు రామాయంపేట మున్సిపాలిటీలో 12 వార్డులకు మహిళ రిజర్వేషన్ ఖరారు లో భాగం గా.మున్సిపాలిటీ లకు సంబందించి ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా వార్డుల రిజర్వేషన్ ప్రక్రియ బీసీ ల డెడికేషన్ కమిషన్ ప్రకారం, ఎస్సీ, ఎస్టి లది 2011 జనాభ లెక్కల ప్రకారం, మహిళ రిజర్వేషన్ ను.జీవో 9 ప్రకారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో లాటరీ ద్వారా కేటాయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనలకు అనుగుణంగా రిజర్వేషన్ కేటాయింపులు చేశామని ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేసారు ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ నగేష్ , ప్రత్యేక అధికారి సంధ్య,ఆర్డీవోలు , మున్సిపల్ కమిషనర్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు

# చెరువులు కుంటల సుందరీకరణకు చర్యలు

**హైడ్రా సీఐ బాలగోపాల్**

**బొల్లారంలో చెరువులు కుంటలు పరిశీలన**

**జిన్నారం మేజర్ న్యూస్:**



బొల్లారం డివిజన్ పరిధిలో హైడ్రా సీఐ బాలగోపాల్ శనివారం చెరువులు కుంటలను తనిఖీ చేశారు.సాధారణ తనిఖీల్లో భాగంగా డివిజన్ పరిధిలోని ఆసానికుంట, దామర చెరువు, కుడి కుంట చెరువులను పరిశీలించారు. ఇటీవల స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చెరువుల సుందరీకరణకు చర్యలు తీసుకోవాలని కోరిన నేపథ్యంలో వాటిని పరిశీలించడం జరిగిందన్నారు. నిరాధారణకు గురైన చెరువులను కబ్జాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా మీది కుంట చెరువును బాగు చేసి సుందరీకరించాలని నాయకులు గుండ్ల మహేందర్ రెడ్డి సిఐ ని కోరారు. హైడ్రా చెరువులు కుంటల అభివృద్ధికి అనునిత్యం పాటుపడుతుందన్నారు.

# సంగారెడ్డి డిపో బస్సుకు, తప్పిన పెను ప్రమాదం.

**వట్టిపల్లి ,సూర్య మేజర్ న్యూస్.**



వట్టిపల్లి మండలంలోని పలువట్ల గ్రామం దగ్గర ,సంగారెడ్డి డిపోకు చెందిన బస్సు నంబర్ టి జి 115 జెడ్ 0043 కు పెను ప్రమాదం తప్పింది .డ్రైవర్ జనార్ధన్ డ్రైవింగ్ లో ఉండగా !అకస్మాత్తుగా గుండెనొప్పి వచ్చింది. తాను నొప్పిని లెక్కచేయకుండా ప్రయాణికులు ముఖ్యమని చాకచక్యంగా బస్సును ఆపినాడు .ప్రయాణికులు గమనించి, కండక్టరుకు సహకరించి 108 కు సమాచారం పంపినారు. వెంటనే 108 సిబ్బంది పలువట్ల బస్సు వద్దకు చేరుకొని, డ్రైవర్ కు ప్రథమ చికిత్స అందించి, జోగిపేట ప్రభుత్వ దవాఖానకుతరలించినా రు.ప్రస్తుతం అతను చికిత్స పొందుతున్నారు. 40 మంది ప్రాణాలు కాపాడిన డ్రైవర్ జనార్ధన్ ను ప్రయాణికులు మెచ్చుకుంటున్నారు. దేవుడు అతనిని కాపాడాలని మొక్కులు మొక్కుచున్నారు.

# కొల్చారంలో సీఎం కప్ టార్చ్ ర్యాలీ :

**సూర్య మేజర్ న్యూస్......**




మెదక్ జిల్లా కోల్చరం మండలంలో శనివారం ఉదయం 10:00 గంటలకు సీఎంకప్ 2025 కార్యక్రమంలో భాగంగా టార్చ్ ర్యాలీ మండల కేంద్రం కొల్చారంలో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ టార్చ్ ర్యాలీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కొల్చారం నుండి ప్రారంభమై గ్రామ వీధుల గుండా కొనసాగుతూ మెయిన్ రోడ్ వరకు సాగింది.ఈ కార్యక్రమంలో గౌరవ మండల విద్యాధికారి శ్రీమతి ఉమారాణి , జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల కొల్చారం ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి శశికళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీ అంజయ్య గ పాల్గొన్నారు.అలాగే పీడీలు శ్రీధర్ రెడ్డి, ప్రతాప్ సింగ్, నవీన్, రుక్మిష్, స్వప్న, కాజా పాషా, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు మరియు ఎంఆర్సి సిబ్బంది కార్యక్రమంలో పాల్గొని టార్చ్ ర్యాలీని విజయవంతం చేశారు.



# కాజిపల్లిలో అక్రమ నిర్మాణాల కూల్చివేత

**జిన్నారం మేజర్ న్యూస్**



:గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని కాజిపల్లి గ్రామం సర్వే సంఖ్య 181లోని ప్రభుత్వ భూమిలో వెలిసిన అక్రమ నిర్మాణాలను తాసిల్దార్ దేవదాసు ఆదేశాల మేరకు అధికారులు శనివారం కూల్చివేశారు. రెవెన్యూ, పోలీస్, మున్సిపల్ అధికారుల సమక్షంలో బేస్మెంట్లు, నిర్మాణాలను తొలగించారు. ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని, నిబంధనల ప్రకారం తొలగింపు ప్రక్రియ కొనసాగుతుందని ఆర్ ఐ జయప్రకాష్ నారాయణ హెచ్చరించారు. ప్రభుత్వ భూముల జోలికి వస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. కార్యక్రమంలో బొల్లారం సిఐ ఎం.రవీందర్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

# గొర్రెలకు,మేకలకు అమ్మ తల్లి నివారణ టీకలు వేసిన పశు వైద్యాధికారి డాక్టర్ పి జి ఎస్ పాండియన్

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



మండలంలోని అల్లాపూర్ గ్రామంలో శనివారం నాడు గ్రామంలో ఉన్న గొర్రెలకు మేకలకు ఉచిత అమ్మ తల్లి టీకాలు క్యాంపు నిర్వహించి గొర్రెలు మరియు మేకలు మొత్తం 288 జీవాలకు అమ్మ తల్లి టీకాలు ఇవ్వడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చరణ్, పశువద్యాధికారి డాక్టర్ పిజియస్ పాండియన్ వార్డు మెంబర్లు విఏ ఎస్ దేవదాస్ , వి ఏ ఎంఏ గని ఓఎస్ రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ భూములు కాపాడేందుకు బుల్డోజర్ యాక్షన్

## రెవిన్యూ ఇన్స్పెక్టర్ సంగీత ఆధ్వర్యంలో కూల్చివేతలు....



**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్ పూర్ మండల పరిధిలోని సర్వే నంబర్ 993 ప్రభుత్వ భూముల్లో అక్రమ కట్టడాలపై అధికారులు చర్యలు చేపట్టారు. శనివారం రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంగీత ఆధ్వర్యంలో బేస్మెట్ల నిర్మాణాలని కూల్చి వేశారు. ఆర్ ఐ సంగీత మాట్లాడుతూ... తాసిల్దార్ ఆదేశాల మేరకు అమీన్ పూర్ మండల పరిధిలోని సర్వేనెంబర్ 993, శట్టికుంట ఎఫ్ టి ఎల్ లో వెలసిన ఇల్లీగల్ నిర్మాణాలను నేలమట్టం చేయడం జరిగింది, అని అన్నారు.ప్రభుత్వ భూములను ఆక్రమించి,నిర్మించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రోడ్లు, పార్కులు, చెరువు ఎఫ్టీల్ బఫర్ జోన్లలో అక్రమ నిర్మాణాలు చేపట్టితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కూల్చివేత కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్

**దుబ్బాక మేజర్ న్యూస్...**



భూంపల్లి గ్రామ వాస్తవ్యులు కుమ్మరి రాజు కిడ్నీ స్టోన్స్ సర్జరీ అయి చికిత్స పొందుతుండగా చైర్మన్ వెంకటయ్య అతనిని పరామర్శించారు.మంగలి చిన్న అంజయ్య పక్షపాతానికి గురై చికిత్స పొందుతుండగా ఈరోజు చైర్మన్ వెంకటయ్య అతనిని పరామర్శించారు.ఈ సందర్భంలో చైర్మన్ వెంకటయ్యతో పాటు సర్పంచ్ జన్నారెడ్డి అక్బర్పేట సర్పంచ్ కుమార్ వీరారెడ్డిపల్లి సర్పంచ్ బాల మల్లేశం ఉప సర్పంచ్ బాల్శెట్టి అనూష నందం,వార్డు సభ్యులు ప్రవీణ్ కొండల్ జంగం నాగరాజు ఇతరులు ఉన్నారు.

# హరీష్ రావు, క్రాంతికిరణ్ సమక్షంలో..బీఆర్ఎస్ లో చేరిన బొడ్షట్ పల్లి సర్పంచ్ వార్డు సభ్యులు



**మునిపల్లి మేజర్ న్యూస్ :**

మండలంలోని బొడ్షట్ పల్లి గ్రామ స్వతంత్ర సర్పంచ్ మల్లేశ్వరి సంగన్నతోపాటు పలువురు వార్డు సభ్యులు, కాంగ్రెస్, బీజేపీలకు చెందిన సుమారు 150మంది నాయకులు, కార్యకర్తలు శనివారం నాడు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పైతర సాయికుమార్, బీఆర్ఎస్ బొడ్షట్ పల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు దత్తు ముదిరాజ్ ల ఆధ్వర్యంలో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ ల సమక్షంలో హైదరాబాద్ లోని హరీష్ రావు స్వగృహంలో బీఆర్ ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో వారందరికి గులాబీ కండువాలు వేసి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు మాట్లాడుతూ గ్రెస్ పార్టీ గ్యారెంటీ ల పేరుతో ప్రజలను వంచించి అధికారంలోకి వచ్చి ఏ ఒక్క హామీ కూడా పూర్తిగా అమలుపరచకుండా ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసిందన్నారు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని, ప్రజలు కేసీఆర్ పాలన రావాలని ఎదురుచూస్తున్నారని వారన్నారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా.. పార్టీ, తాను అండగా ఉంటానని హామీనిచ్చారు. బిఆర్ఎస్ పార్టీ సర్పంచులు గ్రామ అభివృద్ధికి తోడ్పడి ప్రజలతో మమేకమై ప్రజల విశ్వాసాన్ని చురుగొనాలని ఈ సందర్భంగా వారున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శశికుమార్, లింగంపల్లి సర్పంచ్ ఇర్ఫాన్ పటేల్, బీఆర్ఎస్ బొడ్షట్ పల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు దత్తు ముదిరాజ్, నాయకులు కుత్బుద్దీన్, జయరాజ్, విఠల్, లింగంపల్లి అప్సర్, కంకోల్ ఆనంద్ , పొట్టిగారి వీరన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కౌడిపల్లి మండల కేంద్రంలో సీఎం కప్ ర్యాలీ

**కౌడిపల్లి మేజర్ న్యూస్:**

కౌడిపల్లి మండల కేంద్రంలో శనివారం ఎంపీడీవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీఎం కప్ ర్యాలీని స్థానిక పాఠశాల విద్యార్థులతో గ్రామంలో ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. సీఎం కప్ ముఖ్య ఉద్దేశం గ్రామీణ స్థాయి నుండి ప్రపంచ స్థాయి వరకు క్రీడల్లో నైపుణ్యాన్ని ప్రదర్శించవచ్చనీ ఈ అవకాశాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ శ్రీనివాస్ సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణ, ఎంఈఓ బాలరాజ్, ఎంపీఓ రామారావు, జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్ మరియు ఆయా గ్రామాల పీడీలు, పీఈటీలు, సర్పంచులు, ఉపసర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.




# స్వచ్ఛ బొప్పాపూర్ దిశగా భవిష్యత్ కార్యాచరణ..

## బొప్పాపూర్ గ్రామాన్ని సందర్శించిన అక్బర్ పేట భూంపల్లి ఎంపి డి ఓ ఏం పి ఎం పి ఓ..

**దుబ్బాక మేజర్ న్యూస్..**

బొప్పాపూర్ గ్రామములో అక్బర్ పేట భూంపల్లి ఎంపి డి ఓ ఏం పి ఓ గ్రామ సర్పంచ్ మాధవనేని భాను ప్రసాద్ తో కలిసి పర్యటించారు.గత కొన్ని రోజులుగా గ్రామంలో నిర్వీర్యంగా ఉన్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు.గ్రామంలో నిరుప ౕయోగంగా ఉన్న డంపు యార్డు పల్లె ప్రకృతి వనం శ్మశానవాటిక పెండింగ్ పనులు క్రీడా ప్రాంగణం పరిశీలించారు. నూతనంగా మంజూరైన 10,000 మొక్కల నర్సరీ పనులను ప్రారంభించి పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. స్వచ్ఛ బొప్పాపూర్ కి అందరూ కట్టుబడి ఉండాలని స్వచ్ఛత వైపు గ్రామ ప్రజలు అడుగులు వేయాలని కోరారు. గ్రామంలో బెల్ట్ షాపుల నిషేధం అభినందనీయం అని అధికారులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అంజి రెడ్డి. వార్డు సభ్యులు హరికృష్ణ గౌడ్ యువకులు లింగం నరేష్ వేణు తదితరులు పాల్గొన్నారు.



